# ఎలిమెంటరీ స్థాయి బాలికల జాతీయ విద్యా కార్యక్రమము

## National Programme for Education of Girls at Elementary Level(N.P.E.G.E.L)

## 1. NPEGEL అంటే ఏమిటి?

సర్వశిక్షా అభియాన్‌లో భాగంగా ఎలిమెంటరీ స్థాయి బాలికల జాతీయ విద్యా కార్యక్రమం 6 నుండి 14 సం॥ వయస్సు గల బాలికల కొరకు ప్రత్యేకంగా అమలు చేయబడుతున్నది. ఈ పథకమును 50% కేంద్ర ప్రభుత్వ నిధులు మరియు 50% రాష్ట్ర ప్రభుత్వ నిధులతో 2003-04 విద్యా సంవత్సరము నుండి మన రాష్ట్రంలో నిర్వహిస్తున్నాం.

సర్వశిక్షాఅభియాన్‌లో కూడా బాలికల విద్యకొరకు జిల్లాకు 15 లక్షల రూపాయలు ఖర్చు చేస్తున్నాం, కానీ సామాజికంగా వెనుకబడిన బాలికల విద్యాభివృద్ధి కొరకు మరిన్ని నిధుల అవసరం ఉంది. బాలికలు అర్ధాంతరంగా బడి మానివేయకుండా కనీసం 10వ తరగతి వరకు చదువు కొనసాగించాలి. చదువుతో పాటు చక్కని జీవితం గడపడానికి అవసరమయ్యే జీవన నైపుణ్యాలు సంపాదించుకోవాలి. ఇవి ఈ కార్యక్రమం యొక్క ప్రాధాన్యతాంశాలు.

## NPEGEL కార్యక్రమ లక్ష్యాలు :

ఈ కార్యక్రమం ద్వారా క్రింది లక్ష్యాలను మనం సాధించాలి.

- బాలబాలికల మధ్య నమోదు, నిలకడలలో వ్యత్యాసాన్ని తగ్గించడం.
- బాలికల విద్య పట్ల సమాజాన్ని చైతన్యపరచడం.
- బడిబయట ఉన్న 6-14 సం॥ల బాలికలను బడులలో, బ్రిడ్జి క్యాంపులలో, హాస్టళ్ళలో చేర్పించడం.
- బాలికల హాజరు శాతాన్ని మెరుగుపరచడం.
- బాలికలు విషయాల వారిగా 80% సామర్థ్యాలు సాధించడానికి తోడ్పడడం.
- బాలికల విద్యకు అవరోధంగా అనాదిగా వస్తున్న ఆచారాలను, మూఢనమ్మకాలను నిరోధించడం.
- బాలికల్లో ఆత్మవిశ్వాసం, ఆత్మగౌరవం పెంపొందించే కార్యక్రమాల ద్వారా బాలికల్లో సాధికారతను సాధించడం.

**"బాలికల చదువు - భవితకు వెలుగు"**

- బాలికలలో వృత్తి విద్యా కోర్సుల నైపుణ్యాలను, సామర్థ్యాలను పెంపొందించడం.
- పాఠశాలల్లో బాలికలకు స్నేహ పూరిత వాతావరణం కల్పించడం.
- బాలబాలికల మధ్య లింగవివక్షతను తగ్గించడం.
- బాలికల విద్యపై ఉపాధ్యాయులకు అవగాహన మరియు శిక్షణా తరగతులు నిర్వహించడం.




జాతీయ బాలికల ఎలిమెంటరీ కార్యక్రమములో బాలికలు

"చదువుకున్న బాలిక వెలుగునిచ్చు దీపిక"